ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.23.01.2026 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి కోరిక మేరకు మేడారం జాతరకు కేంద్రప్రభుత్వం 3 కోట్ల 70లక్షల రూపాయలు విడుదల చేసింది.
2. తెలంగాణ రైజింగ్- 2047 దార్శనికతతో పనిచేస్తున్న ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు సమీకరిస్తోందని రోడ్లు , భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు.
3. ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారకరామారావును సుమారు 6 గంటలకు పైగా సిట్ కార్యాలయంలో విచారణ కొనసాగుతోంది.
4. కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు రాజకీయాల కు పాల్పడదని, చట్ట ప్రకారమే కేసుల దర్యాప్తు ఉంటుందని ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేశ్కుమార్ గౌడ్ చెప్పారు.

మేడారం జాతరకు కేంద్ర నిధులు

గిరిజన కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చొరవతో కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ, గిరిజన మంత్రిత్వ శాఖలు 3 కోట్ల 70లక్షల రూపాయలు విడుదల చేశాయి. కేంద్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో మేడారం చుట్టుపక్కల ఉన్న ములుగు , లక్నవరం, మేడారం, తాడ్వాయి, దామరవాయి, మల్లూరు, బొగత జలపాతం వంటి ప్రాంతాల్లో పర్యాటకాన్ని ప్రోత్సహించడం కోసం 'గిరిజన సర్క్యూట్ పేరిట ' గతంలో 80 కోట్ల రూపాయలతో పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించింది. అదే విధంగా , యునెస్కో గుర్తింపు లభించిన రామప్ప దేవాలయ అభివృద్ధి కోసం 140 కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం ఖర్చుచేస్తోంది. అమ్మవార్లకు మొక్కులు తీర్చుకోవడానికి రాష్ట్రం నలుమూలల నుంచి , చుట్టుపక్కల రాష్ట్రాల నుంచి వచ్చే భక్తుల కోసం జాతర జరిగే నాలుగు రోజుల పాటు, దక్షిణ మధ్య రైల్వే 30 ప్రత్యేక రైళ్లను కూడా నడుపుతోంది.

పీఎన్

కిషన్ రెడ్డి

అఖండ భారతం కోసం యావద్భారతాన్ని ఏకం చేసిన గొప్ప వ్యక్తి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని.. అందుకే.. కేంద్ర ప్రభుత్వం ఆయన జయంతిని.. జాతీయ దేశభక్తుల దినోత్సవంగా గుర్తించిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ లో ద నేషనలిస్టిక్ థింకర్స్ ఫోరం ఆధ్వర్యంలో జరిగిన సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమంలో పాల్గొని కేంద్రమంత్రి మాట్లాడుతూ.. ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత.. అఖండ భారతావనిని నిర్మించే ప్రయత్నాలు ప్రారంభమయ్యాయన్నారు. ఇందులో భాగంగా భారత్ ను సర్వశక్తివంతమైన దేశంగా మార్చేందుకు.. అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలియజేశారు. వాటి ఫలితాలను మరింత ప్రభావవంతంగా ముందుకు తీసుకెళ్తూ 'వికసిత భారత్ ' లక్ష్యాలతో కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. G-20 దేశాల్లో భారత్.. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా నిలిచిందన్నారు.

జీఎస్

కోమటిరెడ్డి

తెలంగాణ రైజింగ్-2047 దార్శనికతతో పనిచేస్తున్న రాష్ట్రప్రభుత్వం గ్లోబల్ సమ్మిట్ లో 5 లక్షల 75 వేల కోట్ల విలువైన పెట్టుబడులను సమకూర్చిందని రోడ్లు, భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు. అలాగే , దావోస్లో

జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో కూడా పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించినట్లు వివరించారు. హైదరాబాద్ లోని హైటెక్స్ లో జరుగుతున్న ఏస్ టెక్ హైదరాబాద్ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ... నిర్మాణ రంగానికి ప్రభుత్వం అందజేస్తున్న ప్రోత్సాహాన్ని వివరించారు. మన ఆలోచన , లక్ష్యం కేవలం ఈరోజు వరకే ఉండకూడదని , భవిష్యత్తు తరాలకు కూడా ప్రయోజనకరంగా ఉండాలని సూచించారు.

జీఎస్

పొన్నం

జీహెచ్ఎంసీలో శివారు మున్సిపాలిటీలను విలీనం చేసి , అధికారులను నియమించి అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తున్నట్లు హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలోని బంజారాహిల్స్ ఎన్ బీ టీ నగర్ లో ఎనిమిదిన్నర కోట్ల రూపాయలతో కొత్తగా నిర్మించిన మల్టిపర్పస్ ఫంక్షన్ హాల్ ను ఈరోజు ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ... గడిచిన పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అదనంగా ఒక్క చుక్క నీళ్లు కూడా హైదరాబాద్ కు తేలేదని , ఇప్పుడు తమ ప్రభుత్వం గోదావరి ఫేజ్ 2 ప్రాజెక్టు ద్వారా నగరానికి అవసరమైన నీళ్లు తీసుకువస్తున్నామన్నారు. మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని , హైదరాబాద్ లో మహిళలందరూ మహిళా

సంఘాల్లో చేరాలని సూచించారు.     కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు.

BYTE

డెస్క్

మేడారం

మేడారం జాతరలో భక్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది.  5 వేల 500 తాత్కాలిక నల్లాలు ఏర్పాటు చేయడంతో పాటు పలు బోర్ వెల్స్, 5 వేల 700 తాత్కాలిక టాయిలెట్లను నిర్మించింది.    5  వేల మంది శానిటేషన్ సిబ్బందిని నియమించింది. గ్రామీణ నీటి సరఫరా విభాగం- మిషన్ భగీరథ శాఖ ద్వారా 13కోట్ల పైచిలుకు వ్యయంతో  57 పనులను చేపట్టారు. ఈనెల  28 నుండి 31 వ తేదీ వరకు జరిగే మేడారం జాతరకు దాదాపు కోటిన్నర మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు.

జీఎస్

ప్రగతి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ క్రీయాశీల పాలన సమయానుకూల అమలుకు సంబంధించిన ఫ్లాగ్ షిప్ వేదిక 50వ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించింది. ప్రధాన మంత్రి 2015లో ప్రారంభించిన ఈ పథకం అనేక మౌలిక

సదుపాయాలు కల్పిస్తోంది. ఈ ప్రత్యేక శ్రేణిలో భాగంగా ఈరోజు జైపూర్-సికార్-చురు గేజ్ కన్వర్షన్ ప్రాజెక్ట్ కు సంబంధించిన కథనాన్ని అందిస్తున్నాం.

రాజస్థాన్ లోని ఒక ముఖ్యమైన జైపూర్-సికార్-చురు గేజ్ మార్పిడి ప్రాజెక్ట్ ను రైల్వే మంత్రిత్వ శాఖ పర్యవేక్షణలో నార్త్ వెస్ట్రన్ రైల్వే పూర్తి చేసింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా దాదాపు 320 కిలోమీటర్ల పొడవు ఉన్న మీటర్-గేజ్ అలైన్‌మెంట్‌ను బ్రాడ్ గేజ్‌గా మార్చారు. ఈ ప్రాజెక్టు మొత్తం ఖర్చు 1222 కోట్ల రూపాయలు. ఈ కారిడార్‌ను జాతీయ బ్రాడ్-గేజ్ నెట్‌వర్క్‌లో అనుసంధానించారు. ఈ ప్రాజెక్టును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2016 సెప్టెంబర్ లో ప్రగతి కింద సమీక్షించారు. ప్రగతి నేతృత్వంలోని జోక్యం, వివిధ మంత్రిత్వ శాఖల నిరంతర సమన్వయంతో పనులు చురుగ్గా కొనసాగాయి. ఈ చొరవ 2019 ఏప్రిల్లో జైపూర్-సికార్-చురు బ్రాడ్-గేజ్ విభాగం ప్రారంభించబడటానికి ప్రత్యక్షంగా దోహదపడింది.

ఎన్‌ఎస్డీ

కేటీఆర్

ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ కార్యానిర్వాహక అధ్యక్షుడు కే. తారక రామారావును సిట్ అధికారులు విచారిస్తున్నారు. తనకు జారీ అయిన నోటీసులతో తారకరామారావు ఈరోజు ఉదయం హైదరాబాద్ లోని సిట్ కార్యాలయానికి చేరుకున్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

కూడా వెళ్లారు. అయితే అధికారులు తారకరామారావును మాత్రమే విచారణ కోసం  కార్యాలయంలోకి అనుమతించారు.

జీఎస్

మహేష్ కుమార్

కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు రాజకీయాలు చేస్తే బీఆర్ఎస్ నేతలు జైల్లో ఉండేవారని ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. చట్ట ప్రకారమే కేసుల దర్యాప్తు ఉంటుందని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతిపక్ష నేతలవే కాకుండా.. సొంత పార్టీ నేతల ఫోన్లనూ ట్యాప్ చేశారని ఆరోపించారు. ఆ సమయంలో ఫోన్లు మాట్లాడాలంటే భయపడేవాళ్లమని విమర్శించారు.   నటులు, వ్యాపారుల ఫోన్లు ఎందుకు ట్యాప్ చేశారని మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. 547 మంది ఫోన్లను ట్యాప్ చేసినట్లు అధికారులు చెబుతున్నారని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. కేసీఆర్ కూతురు కవిత బయటపెట్టిన అంశాలకు ఆధారాలు ఇవ్వాలని ఆయన కోరారు.

పీఎస్

బీర్ల

అధికారం దూరమై పోతుందనే భయంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చేసిన ఫోన్ ట్యాపింగ్ ఎంతోమంది వ్యక్తిగత భద్రతకు భంగం కలిగించిందని

ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. అధికారం కోసం దేనికైనా పాల్పడతామని అప్పటి ప్రభుత్వ పెద్దలు నిరూపించారని విమర్శించారు. హైదరాబాద్‌లో ఈరోజు మీడియాతో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని,   అమరుల త్యాగాలను అవమానించేలా బీఆర్ఎస్ నాయకులు వ్యవహరించారన్నారు. ఇప్పటికైనా ఆ పార్టీ ప్రజాస్వామ్యబద్ధంగా ప్రతిపక్ష పాత్ర పోషించాలని అయిలయ్య సూచించారు.

డెస్క్

చంద్రబోస్

బ్రిటిష్ వారిని గడగడలాడించిన భరతమాత ముద్దుబిడ్డ నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని ,  ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. నేతాజీ జయంతి సందర్భంగా  రాజన్న సిరిసిల్ల జిల్లా  వేములవాడలో జరిగిన కార్యక్రమంలో ఆది శ్రీనివాస్  మాట్లాడుతూ...

బైట్ - ఆది శ్రీనివాస్

పిటిసి రాజన్న సిరిసిల్ల జిల్లా

**జాతీయ ఓటరు దినోత్సవం**

పౌరులకు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ను వినియోగించుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ రోజు ఓటర్ ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు.

**పీటీసీ – వనపర్తి**

బల్మూరి

బీఆర్ఎస్ శాసన సభ్యులు కే.తారక రామారావు , హరీశ్ రావులపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ శివధర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ సందర్భంగా వారిద్దరు పోలీసు అధికారులను బెదిరించారని తన ఫిర్యాదులో వెంకట్ పేర్కొన్నారు. అధికారులను భయభ్రాంతులకు గురి చేసేలా మాట్లాడటంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. కేసు విచారణను ప్రభావితం చేసేలా అధికారులను భయపెడుతున్నారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. సిట్ అధికారులను బెదిరించడంపై చర్యలు తీసుకోవాలని కోరారు.

డెస్క్

టీబీ ముక్త్ భారత్ అభియాన్

టీబీ పేషెంట్లు ఖచ్చితంగా రోజు పోషకాహారం తీసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ అన్నారు. టీబీ  ముక్త్  భారత్ అభియాన్ లో భాగంగా రాజన్న సిరిసిల్ల  అంబేద్కర్ నగర్ లోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో  టీబీ బాధితులకు పోషకాహార కిట్లు, కోడిగుడ్లను  కలెక్టర్ పంపిణీ చేశారు.

పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా

బాసర అభివృద్ధి

బాసర సరస్వతి ఆలయాన్ని 200 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తామని రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అన్నారు.    ఇవాళ నిర్మల్ జిల్లా బాసర సరస్వతి ఆలయాన్ని వసంత పంచమి సందర్భంగా            ఆమె దర్శించుకున్నారు. అనంతరం      ఆమె మాట్లాడుతూ  ..   రానున్న గోదావరి పుష్కరాల నిర్వహణకు పటిష్ట ఏర్పాటు చేస్తామని వివరించారు.

పిటిసి నిర్మల్ జిల్లా

మొబైల్ రికవరీ

కామారెడ్డి జిల్లా పోలీసులు ప్రతి నెల సగటున 150కి పైగా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను రికవరీ చేసి ,  బాధితులకు తిరిగి అందజేస్తున్నారని   జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. గత ఏడాదిలో సుమారు 3 కోట్ల    రూపాయల విలువైన 1,834

మొబైల్ ఫోన్లను రికవరీ చేయగా, ఇప్పటివరకు మొత్తం 4 వేల 408 ఫోన్లు తిరిగి బాధితులకు అప్పగించినట్లు తెలిపారు.

PTC - కామారెడ్డి